ఉరివేసుకుని ఒకరి ఆత్మహత్య

భైంసాటౌన్, సెప్టెంబర్15: మండలంలోని దేగాం గ్రామానికి చెందిన ఎర్రన్న(40) ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు భైంసారూరల్ ఎస్ఐ శ్రీనివాస్‌యాదవ్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం..ఎర్రన్న కొంతకాలంగా మద్యానికి బానిసై కుటుంబ సభ్యులతో గొడవపడేవాడు. శనివారం భార్య హంసతో గొడవపడ్డాడు. ఆమె మనస్తాపం చెందిన పురుగుల మందు తాగింది. వెంటనే కుటుంబ సభ్యులు ఆమెను చికిత్స కోసం భైంసా దవాఖానకు తరలించారు. ఆదివారం ఉదయం దవాఖానలో చికిత్సపొందుతున్న భార్య హంసవద్దకు వచ్చి మరోసారి గొడవపడి స్వగ్రామానికి వెళ్లిపోయాడు. ఇంటికి వెళ్లిన ఎర్రన్న భార్య చీరెలను తగులబెట్టి ఇంట్లో ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు. తండ్రి మృతిపై ఎలాంటి అనుమానాలు లేవని కుమారుడు మహేశ్ తెలిపారు.

పురుగుల మందు తాగి..

తలమడుగు, సెప్టెంబర్ 15 : మద్యం మత్తులో వ్యక్తి పురుగుల మందు ఆత్మహత్య చేసుకున్న సంఘటన జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని కుచులాపుర్‌లో నివాసం ఉంటున్న మడావి పోతన్న (29) కూలి పని చేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. శనివారం మధ్యాహ్నం మద్యం మత్తులో పురుగుల మందు తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు హుటాహుటిన రిమ్స్‌కు తీసుకెళ్లారు. చికిత్స పొందుతూ శనివారం సాయంత్రం 6 గంటలకు మృతి చెందినట్లు తెలిపారు. భార్య మోతీబాయి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అంజమ్మ తెలిపారు.

మహాలక్ష్మీవాడలో చోరీ

ఎదులాపురం, సెప్టెంబర్ 15 : ఆదిలాబాద్ పట్టణంలోని మహాలక్ష్మీవాడకు చెందిన మధుల రాకేశ్ ఇంట్లో గుర్తు తెలియని వారు చొరబడి బీరువాలో ఉన్న రూ.10 వేలు, గ్యాస్ బుడ్డి చోరీ జరిగిందని సీఐ సీహెచ్ కరుణాకర్ రావ్ తెలిపారు. శనివారం మధుల రాకేశ్ ఇంటికి తాళం వేసి ఊరికి వెళ్లారు. ఆదివారం ఇంటికి రాగా ఇంట్లో ఉంచిన రూ.10 వేలు, గ్యాస్ బుడ్డి చోరీ అయినట్లు ఫిర్యాదు మేరకు ఎస్ఐ విష్ణు ప్రకాశ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడిగా విలాస్ గాదేవార్

భైంసా, సెప్టెంబర్, 15: నిర్మల్ జిల్లా ఆర్యవైశ్య సంఘం మహాసభ జిల్లా అధ్యక్షుడిగా బీఆర్ఎస్ ముధోల్ నియోజకవర్గ నాయకులు విలాస్ గాదేవార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యదర్శిగా సాయినాథ్ గుజ్జల్‌వార్, కోశాధికారిగా శ్రీశైలం దర్బార్, అదనపు కార్యదర్శిగా విశ్వనాథ్ ఎన్నికయ్యారు. వీరిని పూలమాల శాలువాతో సత్కరించారు.

విజయవంతం చేయాలి

ఇంద్రవెల్లి, సెప్టెంబర్15 : ఈ నెల 17న మండలంలోని కెస్లాపూర్‌లో నిర్వహించే ఆదివాసీ ఐక్య వేదిక సభను విజయవంతం చేయాలని తొమ్మిది తెగల సమన్వయ కర్త సిడం భీంరావ్ పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలో ఆదివాసీల ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు అంశాలతో పాటు జైనూర్ ఘటనపై చర్చించారు. ఈ నెల 17న నిర్వహించే ఆదివాసీల ఐక్య వేదిక సభను ఆదివాసీల పెద్దలు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ పెద్దలు కోట్నాక్ బారిక్‌రావ్, మనోజ్, వసంత్‌రావ్, రాజేశ్వర్, మారుతి, కేశవ్‌రావ్, హనుమంత్‌రావ్, పుర్కా చిత్రు, సాగర్ తదితరులున్నారు.

బుద్ధుడు చూపిన మార్గంలో నడవాలి

ఇంద్రవెల్లి, సెప్టెంబర్15 : గౌతమ బుద్ధుడు చూపిన శాంతి మార్గంలోనే అందరూ నడవాలని బౌద్ధ భిక్షువు పూజ్యభంతేజీ జీవక్ అన్నారు. ఆదివారం మండలంలోని కెస్లాపూర్‌లోని కెస్లాగూడ(ఎం)గ్రామంలో బౌద్ధ వర్షవాస్ దివస్‌లో భాగంగా ప్రవచనాలను బోధించారు. సత్వాజీగూడ బుద్ధవిహార్‌లో బౌద్ధ భిక్షువు పూజ్య భంతేజీ పూర్ణ, బుద్ధనగర్‌లోని బుద్ధవిహార్‌లో బౌద్ధ భిక్షువు పూజ్యభంతేజీ ప్రజ్ఞాశీల్ భంతేజీలకు కెస్లాగూడ ల్లో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ మండల కమిటీ ప్రధానకార్యదర్శి కామ్‌రాజ్ వాగ్మారే, దళిత సంఘాల నాయకులు మస్కే రాజ్‌వర్ధన్, కాంబ్లే ఉత్తం, సావంత్ లహుదాస్, సునీల్ సోన్‌కాంబ్లే, దయానంద్, శివాజీ, తదితరులున్నారు.

మార్గదర్శకుడు సంత్ సేవాలాల్ మహారాజ్

- బీఆర్ఎస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు గంభీర్ ఠాక్రే

ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు, నాయకులు

బేల, సెప్టెంబర్ 15 : సంత్ సేవాలాల్ మహారాజ్ సూచించిన మార్గాన్ని ప్రతి ఒక్కరూ అనుసరించాలని బీఆర్ఎస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు గంభీర్ ఠాక్రే పిలుపునిచ్చారు. ఆదివారం చప్రాలలో బంజారా కులస్తులు ఘనంగా సేవాలాల్ పాద్ది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ప్రతి ఏటా సంత్ సేవాలాల్ మహారాజ్ పద్ది కార్యక్రమం ఎంతో ఉపవాస దీక్షలు చేపట్టి గ్రామంలో స్వచ్ఛత కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం గ్రామంలో మహారాజ్ పల్లకితో శోభాయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అడనేశ్వర్ ఫౌండేషన్ చైర్మన్ సతీశ్ పవర్, బీఆర్ఎస్ నాయకులు విపిన్ ఖోడే, యాసం సతీశ్, ఆర్.ప్రభాకర్, రోహిదాస్ రాథోడ్, ప్రకాశ్ జాదవ్, గ్రామస్తులు, మహిళలున్నారు.

తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలు

అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పిస్తున్న సీపీఐ నాయకులు

బోథ్, సెప్టెంబర్ 15 : తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాలను మండలంలో సీపీఐ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. మండల కేంద్రంలోని అమర వీరుల స్తూపం వద్ద తెలంగాణ సాయుధ పోరాటంలో అమరులైన వీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ బోథ్ నియోజకవర్గ కార్యదర్శి గోవర్ధన్ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటం దేశ చరిత్రలో చెదరని చరిత్రగా పేర్కొనవచ్చన్నారు. ఈ పోరాటంలో 1946లో ప్రారంభమై 1951 అక్టోబర్ 21న ముగిసిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు సిరిపురం దాస్, ఒడిసెల భోజన్న, పట్టణాధ్యక్షుడు ఎల్.నరేశ్, మున్సిఫ్, కార్తిక్, సుమేర్ పాషా పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయాలి

బోథ్, సెప్టెంబర్ 15 : రాష్ట్ర ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ, సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని బీఆర్ఎస్ పార్టీ యూత్ ప్రెసిడెంట్ మెడిచెల్మ ప్రవీణ్ ప్రకటనలో డిమాండ్ చేశారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకంలో రూ.లక్షతో పాటు తులం బంగారం ఇవ్వాలన్నారు. వికలాంగులకు రూ.6 వేలు పింఛన్ ఇస్తామని చెప్పి హామీ ఏమైందని ప్రశ్నించారు. వెంటనే హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

ఇంజినీర్లతోనే చరిత్ర నిర్మాణం

ఎదులాపురం,సెప్టెంబర్15: చరిత్ర నిర్మాణం కావాలంటే అది ఇంజినీర్లతోనే సాధ్యమని, ఆ దిశగా జిల్లా ఇంజినీర్లు ఎదగాలని బోథ్ మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావ్ అన్నారు. మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతిని పురస్కరించుకొని ఆర్కిటెక్ట్స్ ఇంజినీర్స్ అండ్ ఎల్టీపీఎస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఇంజినీరింగ్ డేను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ఓ ఫంక్షన్ హాలులో నిర్వహించిన ఈ వేడుకలను మాజీ ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇటీవల జడ్పీ డీఈ రఫాత్‌ఉల్లా మరణించగా ఆయన ఆత్మ శాంతికి రెండు నిమిషాలు మౌనం పాటించారు. హైదరాబాద్‌లో మూసి నది వరదల సమయంలో విశ్వేశ్వరయ్య సూచనల మేరకు ఎన్నో బ్రిడ్జిలు నిర్మించారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఖమర్ అహ్మద్, అర్కిటిక్స్ ఇంజినీర్స్ అండ్ ఎల్టీపీఎస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఏ జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి అబ్దుల్ రబ్, కోశాధికారి మాటేడి రాజు, గౌరవ అధ్యక్షుడు ఎస్. ప్రకాశ్‌రావు, ఉపాధ్యక్షుడు బేర శ్రీనివాస్, సయ్యద్ సబీర్‌అలీ, సంయుక్త కార్యదర్శులు అల్మాస్ ఖాన్, సుశాంత్, సభ్యులు కే.సంతోష్‌కుమార్, అర్షద్‌అలీ, విష్ణు, సీనియర్ నాయకుడు బాలురి గోవర్ధన్‌రెడ్డి, వార్తు కౌన్సిలర్లు ఆకుల ప్రవీణ్‌కుమార్, వెనకంటి ప్రకాశ్, ఉన్నారు.

విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో ఎద్దు మృతి

-విద్యార్థులకు తప్పిన పెను ప్రమాదం

విద్యుత్ అధికారులను నిలదీస్తున్న రైతులు

బజార్‌హత్నూర్, సెప్టెంబర్15 : మండలంలోని ఆదర్శ పాఠశాల బాలికల వసతిగృహ ప్రాంగణంలో నేలపై పడి ఉన్న విద్యుత్ తీగలు తగిలి ఎద్దు(కంక) మృతి చెందిన సంఘటన బజార్‌హత్నూర్ మండలంలో ఆదివారం జరిగింది. రైతులు తెలిపిన వివరాల ప్రకారం..బజార్‌హత్నూర్ గ్రామానికి చెందిన కేస్వే సునీల్‌కు చెందిన ఎద్దును వసతి గృహ ప్రాంగణంలో మేతకు వెళ్లింది. ప్రాంగణంలోని విద్యుత్ తీగలు నేలపై పడి ఉండడంతో ఎద్దుకు తగిలి షాక్‌తో అక్కడికక్కడే మృతి చెందింది. సబ్‌స్టేషన్‌లో ఉన్న విద్యుత్ అధికారులకు విద్యుత్ సరఫరా నిలిపివేయాలని కోరినప్పటికీ నిర్లక్ష్యంగా వ్యవహరించారని బాధిత రైతు తెలిపాడు. ఇదే విద్యార్థులకు జరిగితే ఎలా అని అధికారులను గ్రామస్తులు నిలదీశారు. మృతి చెందిన కంక విలువ సుమారు రూ.50వేలకు పైగా ఉంటుందని రైతు పేర్కొన్నారు.

క్రికెటర్ చిన్ని కుటుంబానికి ఆర్థిక సాయం

ఆర్థిక సహాయం అందజేస్తున్న నాయకులు

ఎదులాపురం, సెప్టెంబర్ 15 : ఆదిలాబాద్ పట్టణంలోని శాంతినగర్ కాలనీకి చెందిన బచ్చుల శ్రీహరి చిన్ని ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన విషయం తెలిసిందే. బాధిత కుటుంబానికి మాదిగ జాగృతి సంఘం జిల్లా నాయకులు శనివారం రూ.15 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ముందుగా బచ్చుల శ్రీహరి చిన్ని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. చిన్నికి ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నారని, వారికి చదువుకు సాయం అందిస్తామని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు నాతరి రమేశ్ మహారాజ్, మాదిగ జాగృతి సంఘం జిల్లా కో కన్వీనర్లు ఎల్మాల నగేశ్ మహారాజ్, డాక్టర్ బొమ్మన రవికాంత్ మహారాజ్, బొర్రా నగేశ్ మహారాజ్, రాచర్ల నారాయణ మహారాజ్, అగ్గిమల్ల గణేశ్ మహారాజ్, వివిధ మండలాల బాధ్యులు మర్రి భూమన్న, బడుగు రాజేశ్వర్, సర్కిల్ నరేశ్, అన్నెల లక్ష్మణ్, నల్లగంటి రవికుమార్ పాల్గొన్నారు.

నిర్మల్ వినాయక నిమజ్జన శోభాయాత్రలో పాల్గొన్న భక్తులు

ఖానాపూర్‌లో శోభాయాత్రను ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్ సత్యం

కుంటాల : శోభాయాత్రలో పాల్గొన్న యువకులు

ముథోల్ : శోభాయాత్రను ప్రారంభిస్తున్న గ్రామస్తులు

ఘనంగా వినాయక నిమజ్జనోత్సవం

నిర్మల్ చైన్‌గేట్, సెప్టెంబర్,15: నిర్మల్ పట్టణంలో 9 రోజులు పూజలందుకున్న వినాయక విగ్రహాలను బంగల్‌పేట్‌లో గల వినాయక్ సాగర్‌లో నిమజ్జనం నిర్వహించారు. రూ.38 వేలు పలికిన ఏమ్మార్ టవర్స్ లడ్డూ.. పట్టణంలోని ఏఎన్‌రెడ్డి కాలనీలో ఏఎంఆర్ అపార్ట్‌మెంట్‌లో నిర్వహించిన వేలంపాటలో పాల్గొన్న బోరంచు సవిత మోహన్ రెడ్డి దంపతులు రూ. 38 వేలు వేలం పాట పాడి లడ్డూ ప్రసాదాన్ని దక్కించుకున్నారు. నోట్ల హారాన్ని రూ.23 వేలకు గన్నాయి విజ్ఞతేజ, రవిచంద్ర దంపతులు దక్కించుకున్నారు. వీరికి అపార్ట్‌మెంట్ మేనేజ్‌మెంట్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. అనంతరం గణేశ్ నిమజ్జనోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేనేజ్‌మెంట్ కమిటీతో పాటు అపార్ట్‌మెంట్ వాసులు పాల్గొన్నారు.

పొచ్చెరలో లడ్డూ @రూ.56వేలు

బోథ్, సెప్టెంబర్ 15 : పొచ్చెర లోని హనుమాన్ రెడ్డి యూత్ గణేశ్ వద్ద నిర్వహించిన వేలంలో లడ్డూను తక్కల రవీందర్ రెడ్డి రూ.56 వేలకు దక్కించుకున్నారు. వారిని యూత్ సభ్యులు సన్మానించారు.

లడ్డూను దక్కించుకున్న ఏఎస్సై

భైంసా, సెప్టెంబర్, 15 : పట్టణంలో ఆదివారం జరిగిన గణేశ్ నిమజ్జన వేడుకల సందర్భంగా శివసేన యూత్ గణేశ్ మండలికి చెందిన లడ్డును భైంసా ఏఎస్సై అవినాష్ కుమార్ దక్కించుకున్నారు. ఈ లడ్డును ఏఎస్సై వేలం పాటలో రూ.3002కు దక్కించుకున్నారు. అనంతరం భట్టిగల్లీ భజరంగ్ యూత్ గణేశ్ మండలి వద్ద రోకడ్ ఖాతా బుక్‌ను సైతం రూ.1,016కు వేలం పాట పాడారు. ఈ సందర్భంగా ఎస్సై జానకీ షర్మిల, ఎమ్మెల్యే రామారావు పటేల్ లడ్డూను ఏఎస్సైకి అందించి సత్కరించారు.

ఆర్యవైశ్య సంఘం లడ్డూ రూ.1.13 లక్షలు..

పట్టణంలోని ఆర్యవైశ్య సంఘం గణేశ్ మండలి లడ్డూ రూ. 1.13 లక్షలకు పలికింది. వేలం పాటలో మండలంలోని ఇలేగాం గ్రామానికి చెందిన కౌటికివార్ కృష్ణ వేలం పాటలో దక్కించుకున్నారు. ఈ సందర్భంగా ఆయనను ఆర్యవైశ్య సంఘం సభ్యులు శాలువాతో ఘనంగా సత్కరించారు.

గోదావరి బ్రిడ్జి వద్ద నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన

బాసర, సెప్టెంబరు 15 : బాసరలోని గోదావరి నది వద్ద నిమజ్జన ఏర్పాట్లను ఆదివారం సీఐ మల్లేశ్, తహసీల్దార్ పవన్‌చంద్ర, ఎస్ఐ గణేశ్ పరిశీలించారు. ఎలాంటి ఇబ్బందులు రాకుండా ముందస్తుగా అన్ని పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని సూచించారు.

గణేశ్ మండపం వద్ద ముస్లింల అన్నదానం

బోథ్, సెప్టెంబర్ 15 : మండలకేంద్రంలోని శివశక్తి గణేశ్ మండలి వద్ద ఆదివారం షేక్ షాకీర్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆ దేవుని ఆశీస్సులు అందరిపై ఉండాలని వేడుకున్నారు. సోదరాభావంతో మండలి సభ్యులు, ముస్లిం యువకులు భక్తులకు అన్నం వడ్డించారు.

శాంతిభద్రతల పరిరక్షణకు సహకరించాలి

-ఉట్నూర్ డీఎస్పీ నాగేందర్

ఉట్నూర్,సెప్టెంబర్15: శాంతిభద్రతల పరిరక్షణకు సహకరించాలని ఉట్నూర్ డీఎస్పీ నాగేందర్ అన్నారు. ఉట్నూర్ పట్టణంలోని ప్రధాన వీధుల గుండా ఆదివారం బెటాలియన్ పోలీస్‌లతో కలిసి కవాతు నిర్వహించారు. వినాయక నవరాత్రి ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహించుకోవాలని, పట్టణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకుండా శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ సీఐ మురళి, ఎస్ఐ మనోహర్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

ఇంద్రవెల్లిలో..

ఇంద్రవెల్లి, సెప్టెంబర్ 15 : గణేశ్ ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహించాలని ఉట్నూర్ డీఎస్పీ నాగేందర్‌గౌడ్ అన్నారు. మండలకేంద్రంలోని తెలంగాణ తల్లి చౌక్ నుంచి స్థానిక పోలీస్‌స్టేషన్ వరకు కవాతు నిర్వహించారు. గణేష్ నిమజ్జన కార్యక్రమాలను శాంతియుత వాతావరణంలో నిర్వహించి పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ సీఐ మొగిలి, ఎస్ఐ దుబ్బాక సునీల్ తదితరులు పాల్గొన్నారు.

బాణసంచాకు అనుమతి లేదు..

-ఆదిలాబాద్ డీఎస్పీ జీవన్‌రెడ్డి

ఎదులాపురం, సెప్టెంబర్ 15 : గణపతి నిమజ్జన కార్యక్రమంలో భాగంగా పట్టణంలో పూర్తి పోలీసు భద్రత ఉంటుందని ఆదిలాబాద్ డీఎస్పీ జీవన్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. దాదాపు 200 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి, నిరంతరం ఈ వీడియోగ్రఫీ నిర్వహిస్తూ, ప్రత్యేకంగా నిమజ్జనం రోజున డ్రోన్ కెమెరాతో చిత్రీకరిస్తామని తెలిపారు. నిమజ్జనంలో ఉత్సవ కమిటీ సభ్యులు ఫైర్ క్రాకర్స్, బాణసంచాల కాల్చడానికి అనుమతి లేదని సూచించారు. ఉల్లంఘించిన వారిపై పోలీసు చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అదేవిధంగా డీజే యజమానులు పరిమితికి మించి సౌండ్ సిస్టం ఏర్పాటు చేయకూడదని సూచించారు. ఏర్పాటు చేసిన ఓనర్లపై చర్యలు ఉంటాయని తెలిపారు. ప్రత్యేకంగా చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి బ్రీత్ అనలైజర్ ద్వారా డ్రంక్ అండ్ డ్రైవ్‌ను నిర్వహిస్తామని తెలిపారు. నిమజ్జనం రోజున యువత మద్యం సేవించి వాహనాలను నడప కూడదని తెలిపారు. ర్యాలీ ప్రారంభం అయిన తర్వాత ట్రాఫిక్ ఆంక్షలు ఉన్నందున పట్టణంలోని వినాయక్ చౌక్, దేవిచంద్ చౌక్, గాంధీక్‌చౌక్, అంబేద్కర్‌చౌక్, నేతాజీచౌక్, శివాజీ చౌక్ ప్రదేశాల మార్గంలో ట్రాఫిక్ ఆంక్షలు ఉన్నందున భారీ వాహనాలు, ఫోర్ వీలర్స్‌లకు అనుమతి లేదన్నారు.

నిర్మల్‌లో వేలంపాటలో లడ్డూ ప్రసాదాన్ని దక్కించుకున్న దంపతులను సన్మానిస్తున్న మేనేజ్‌మెంట్ కమిటీ

బైంసాలో ఏఎస్పీకి లడ్డూ అందజేస్తున్న ఎస్పీ

భోథ్‌లో అన్నదానం చేస్తున్న ముస్లిం యువకులు

ఉట్నూర్‌లో కవాతు నిర్వహిస్తున్న డీఎస్పీ, పోలీస్ అధికారులు

ఎంపీ, ఎమ్మెల్యేల అరెస్టు

ఉట్నూర్, సెప్టెంబర్ 15 : కుమ్రం భీం జిల్లా జైనూర్ మండలానికి వెళ్తున్న ఎంపీ గోడం నగేశ్, ఎమ్మెల్యే పాయల్ శంకర్‌ను ఆదివారం ఉట్నూర్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. జైనూర్ ఘటనపై ప్రభుత్వం ఏకపక్షంగా వెళ్తుందన్నారు. దాడులు చేసిన వారిని వదిలి ఆదివాసులపై కేసులు పెడుతున్నారని ఆరోపించారు. ఇక్కడ రాష్ట్ర నాయకుడు రితేశ్ రాథోడ్, తదితరులు ఉన్నారు.

ఉట్నూర్‌లో ఎంపీ గోడం నగేశ్, ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్‌ను అరెస్టు చేసిన పోలీసులు

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు

ఉట్నూర్, సెప్టెంబర్15 : ఉట్నూర్ డివిజన్ కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో 2005-06 విద్యా సంవత్సరంలో పదోతరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఒక్క చోటకు చేరారు. ఈ సందర్భంగా అప్పటి ప్రధానోపాధ్యాయురాలు కౌసల్య, ఉపాధ్యాయులు సత్యనారాయణ, మయాకర్, లచ్చిరెడ్డి, గోపగాని రవీందర్, జగన్మోహన్, శంకర్, చంద్రశేఖర్, శ్యాంకుమార్, వీరయ్య, ధనుంజయ్‌ను ఘనంగా సన్మానించారు. అలాగే బ్యాచ్‌లో వివిధ కారణాలతో మరణించిన 8 మంది విద్యార్థులకు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ధరంసింగ్, పృథ్వీరాజ్, నవీన్, ధరణి రాజేష్, అలీం, ఇంద్రజిత్, బాబా, పత్మలత, సద్దాం, షాకీర్ పాల్గొన్నారు.

ప్రజలంతా సంతోషంగా ఉండాలి

ఉట్నూర్ రూరల్, సెప్టెంబర్ 15: ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. ఆదివారం మండలంలోని వేణునగర్ గ్రామంలోని హనుమాన్ మందిరంలో ఏర్పాటు చేసిన వినాయక మండలిలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేశారు.

వినాయకుడి మండపం వద్ద గో పూజ

నిర్మల్ అర్బన్, సెప్టెంబర్ 15 : వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిర్మల్ పట్టణ గణేశ్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఆదివారం బుధవార్‌పేట్ గణేశ్ 4వ నంబర్ గణేశ్ మండపం వద్ద గోపూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

వినాయకుడికి 108 నైవేద్యాలు

ఉట్నూర్, సెప్టెంబర్15: గణేశ్ నవరాత్రులను పురస్కరించుకుని ఉట్నూర్‌లోని అంగడిబజార్ గణేశ్ మండపంలో వినాయకుడికి 108 రకాల నైవేద్యాలను భక్తులు సమర్పించారు. అనంతరం మహిళలు కుంకుమ పూజలు చేశారు.

వైభవంగా ఓనం పండుగ

ఆలయానికి వస్తున్న భక్తులు

కేరళ రాష్ట్రంలోని అతిపెద్ద పండుగ అయిన ఓనం వేడుకలను ఆదివారం ఆదిలాబాద్ జిల్లాకేంద్రంలోని బెల్లూరిలోని అయ్యప్ప స్వామి ఆలయంలో భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. పండితులు హోమం నిర్వహించారు. అనంతరం ఓనం పండుగ ప్రాముఖ్యతను వివరించారు. ఈ పూజా కార్యక్రమాల్లో భక్తులు పాల్గొన్నారు.

- ఆదిలాబాద్ ఫొటోగ్రాఫర్, సెప్టెంబర్ 15

ఆదర్శనీయుడు మోక్షగుండం విశ్వేశ్వరయ్య

మోక్షగుండం విశ్వేశ్వరయ్య విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న నాయకులు

నిర్మల్ అర్బన్, సెప్టెంబర్ 15 : ఆధునిక భారత నిర్మాణానికి పునాది వేసిన మహనీయుడు భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య అని నిర్మల్ మున్సిపల్ చైర్మన్ గంద్రత్ ఈశ్వర్ అన్నారు. నిర్మల్ పట్టణంలోని చైన్‌గేట్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన భారత రత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య విగ్రహాన్ని పలువురు ఇంజినీర్లతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం పూలమాల వేసి నివాళులర్పించారు. తాగునీటి, సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణంలో కీలక పాత్ర పోషించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఈఈ శంకరయ్య, అశోక్ కుమార్, రామారావు, శైలేందర్, డీఈ సంతోష్, తుకారాం, రాజేందర్, భీం సింగ్, తదితరులున్నారు.

కుభీర్ శిల్పకళాకారుడికి ఘన సన్మానం

సాయిశ్యాంను సత్కరిస్తున్న అధికారులు

కుభీర్, సెప్టెంబర్ 15 : మోక్ష గుండం విశ్వేశ్వరయ్య జయంతి, ఇంజినీర్స్‌డే సందర్భంగా జిల్లా కేంద్రం నిర్మల్‌లో కుభీర్‌కు చెందిన ప్రముఖ శిల్ప కళాకారుడు పర్వత్‌వార్ సాయిశ్యామ్‌ను అభినందిస్తూ పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ అధికారులు శాలువా, పూలమాలలతో సత్కరించారు. కృష్ణశిలతో ఈ కళాకారుడు చెక్కిన మోక్షగుండం విశ్వేశ్వరయ్య విగ్రహం ఆదివారం ఆయన జయంతి సందర్భంగా నిర్మల్‌లో ఆవిష్కరించారు.

ఛత్రపతి శివాజీ విగ్రహావిష్కరణ

విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న నాయకులు

లక్ష్మణచాంద, సెప్టెంబర్ 15 : మండల కేంద్రంలో ఆదివారం ఛత్రపతి శివాజీ విగ్రహావిష్కరణ కార్యక్రమం కనుల పండుగా సాగింది. తాజా మాజీ సర్పంచ్ సురకంటి మృత్యం రెడ్డి మాట్లాడుతూ శివాజీ విగ్రహాన్ని ప్రతిష్ఠాపనకు యువత ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అడ్వాల రమేశ్, అట్ల రాంరెడ్డి, రాజు తదితరులున్నారు.

మరింత ప్రతిభ చాటాలి

కుంటాల, సెప్టెంబర్, 15: కుంటాల మండల కేంద్రంలో ఇటీవల ప్రభుత్వ ఉద్యోగం సాధించిన ఎనగందుల సాగర్ కుమార్‌ను ఆదివారం మండల పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కుంటాల పద్మశాలీ సంఘం మండల అధ్యక్షుడు గుద్దేటి గంగాధర్, భోగ గోవర్ధన్, భోగ గజేంధర్, చాట్ల శ్రావణ్, అంగరి గజేంధర్, వై. రాములు, గజేందర్, భోజన్న, తదితరులు పాల్గొన్నారు.

అద్దె బస్సు డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలి

నిర్మల్ అర్బన్, సెప్టెంబర్ 15 : అద్దె బస్సు డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలని టీజీఆర్టీసీ హైర్ బస్ డ్రైవర్స్ క్లీనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఫయాజ్ అన్నారు. ఆదివారం వారితో సమావేశం నిర్వహించారు. అద్దె బస్సు డ్రైవర్ల వేతన సవ